క్లుప్తంగా

శాకాంబరిదేవీగా అలంకరణ



దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆషాఢమాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీమాతను వివిధ రకాల కూరగాయలతో దండలు తయారు చేకి ప్రత్యేకంగా అలంకరించారు. పలువురు మహిళలు కూరగాయల దండలు తయారు చేసే కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. శాకాంబరిదేవీ రూపంలో ఉన్న అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించి లలితా సహస్ర పారాయణం చేశారు. సాయంత్రం ఆలయం ప్రాంగణంలో వాసవీమాత పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలోని సంతోషిమాత, రేణుక ఎల్లమ్మను శాకాంబరి మాతగా అలంకరించారు. సంతోషిమాత ఆలయం, విద్యానగర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో అమ్మవారిని కూరగాయలు, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

చిన్మయ్యస్వామి మఠంలో ఏకాదశి ఉత్సవాలు

నవాబ్‌పేట: మండలంలోని కొల్లూర్ చిన్మయ్య స్వామి మఠంలో మూడురోజుల పాటు ఏకాదశి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి నందీశ్వరస్వామి తెలిపారు. శనివారం నుంచి సోమవారం వరకు మఠంలో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. వందల సంవత్సరాలుగా చిన్మయ్యస్వామి మఠంలో జరిగే ఏకాదశి ఉత్సవాలకు ఉమ్మడి జిల్లాతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తుంటారని పేర్కొన్నారు. శనివారం ప్రత్యేక అభిషేకాలు, ఏకాదశి రోజు ఉపవాస దీక్షలు, ప్రత్యేక అలంకరణలు, ఊరేగింపులు ఉంటాయని వివరించారు. అనంతరం సోమవారం చిన్మయ్య స్వామి తపస్సు చేసిన గుట్టలో ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమం ముగిస్తున్నట్లు వివరించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

హన్వాడ: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంపీడీఓ యశోదకు వినతిపత్రం అందజేశారు. మూడు నెలల జీతాలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో తమ భార్యాపిల్లలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 9న హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన సమ్మెలో తాము పాల్గొంటామని, అందుకు అనుమతించాలని ఎంపీడీఓను కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం మండలాధ్యక్షుడు వెంకటయ్య, అంజిలయ్య, చెన్నయ్య, మల్లేశ్, అనంతయ్య, రాజు, వెంకటయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

రోబోటిక్స్‌పై వర్క్ షాప్

గండేడ్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన సోహం అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం రోబోటిక్స్‌పై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మూడేళ్లుగా అకాడమీ వారు రోబోటిక్స్‌పై అవగాహన కల్పిస్తూ సైన్సుఫేర్‌లో పాల్గొనేలా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్‌ఎం జనార్దన్ మాట్లాడుతూ సోహం అకాడమి నిర్వహిస్తున్న వర్క్‌షాపు విద్యార్థులకు భవిష్యత్‌లో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సోహం అకాడమీ ప్రతినిధి అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ



స్టేషన్ మహబూబ్‌నగర్: మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఉందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలమూరు ఆధ్వర్యంలో శుక్రవారం ఏనుగొండలోని రాంరెడ్డి లయన్ కంటి ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలమూరు అధ్యక్షుడు రామ్‌కుమార్, కార్యదర్శి బాబుల్‌రెడ్డి, సభ్యులు శివప్రసాద్, జయరాజ్‌యాదవ్, విఘ్నేశ్, అశోక్, కృష్ణారెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవం

హన్వాడ: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ర్యాలీలో తహసీల్దార్ కిష్టానాయక్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, హెడ్ కానిస్టేబుల్ ఇదాయత్ అలీ, కానిస్టేబుళ్లు యాదయ్య, యాదమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం



కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): నిజాంకు వ్యతిరేకంగా దున్నిన వాడికే భూమి అని పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, మాజీ సీఎం రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పేదల తరఫున నిలబడి పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, హౌజింగ్ పీడీ వైద్యం భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పద్మావతికాలనీలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కాంగ్రెస్ నాయకులు రఘురామిరెడ్డి, కుమార్‌గౌడ్, అంజద్, ఖాజాపాషా, మురళి, ఆంజనేయులు, వెంకట్రాములు, సరోజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాములు, నాయకులు చంద్రకాంత్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

రోశయ్యకు ఘననివాళి

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా కేంద్రంలోని డీఐజీ, ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్పీ జానకి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల టౌన్: మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి దివంగత రోశయ్య జయంతిని శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, వైస్ చైర్‌పర్సన్ సారిక, వార్డు కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, రమేశ్, చైతన్యచౌహాన్, రాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్పీ ఇతర అధికారులు

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కౌకుంట్ల మండలం తిర్మలాపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మండ్ల మాసమ్మ అనారోగ్యంతో మృతిచెందగా.. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన వడ్డే కురుమూర్తి ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొంది గ్రామానికి రావడంతో ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

అడ్డాకుల: మండలంలోని రాచాలకు చెందిన వాకిటి రమేశ్ కుమారుడు వరుణ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా రూ.7లక్షల ఎల్‌ఓసీ మంజూరైంది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీని అందజేశారు. కార్యక్రమంలో రాచాల రాముడ్డి తదితరులు ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



యన్మన్‌గండ్ల హాస్టల్‌లో పరిసరాలు పరిశీలిస్తున్న వైద్య బృందం

నవాబ్‌పేట: పరసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని యన్మన్‌గండ్ల బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం హాస్టల్‌లో పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీ వ్యవస్థను సరిచూసుకోవాలని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే విద్యార్థులకు అందించే తాగునీరు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట వైద సిబ్బంది శరభలింగం తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: నగరంలోని 60 డివిజన్ల పరిధిలో శుక్రవారం 'ఫ్రై డే.. డ్రై డే' నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఆవరణలోని నీటి డ్రమ్ములు, బకెట్లలో నిల్వ నీటిని పారబోయించారు. సంప్‌లలో ఫినాయిల్ చల్లించి వీధులను శుభ్రపరిచారు. అలాగే కొన్ని డివిజన్లలో దోమల నివారణకు ఫాగింగ్‌తోపాటు రసాయనాలను పిచికారీ చేశారు.

ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

దేవరకద్ర: సీజనల్‌గా వచ్చే వ్యాధుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్ బాబు కోరారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా దేవరకద్రలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్యం పనులు చేయిస్తున్నామని దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఈఓ సీత్యానాయక్, వైద్యాధికారి శరత్‌కుమార్, అధికారులు, వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

వివేకానందుడు యువతకు ఆదర్శం



నివాళులర్పిస్తున్న నాయకులు, యువకులు

నవాబ్‌పేట: యువత స్వామి వివేకానందుడు యువతకు ఆదర్శమని.. ఆయన చూపినమార్గంలో నడిచి దేశాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలని బీజేపీ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద ఆయన వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవాగుణంతో ముందుకు పోవాలని వివేకానందుడు చెప్పినట్లు ధారిద్ర దేవోభవ అనే విషయాన్ని గుర్తు చేసుకుని బీదరికాన్ని పారదోలేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ్ పరివార్ నాయకులు శివాజీ, రఘు, బీజేపీ ప్రధానకార్యదర్శి గణేశ్‌చారి, రాఘవేంద్రచారి, మార్కెట్ మాజీ డైరెక్టర్ నర్సింహులు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, నరేశ్, సత్యం, నర్సింహ, యాదయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాతబజార్ వాసులను మోసం చేశారు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

జడ్చర్ల టౌన్: పాతబజార్ వాసులను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మోసం చేశారని బీజేపీ అధికార ప్రతినిధి బాలవర్ధన్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిగ్నల్‌గడ్డ వద్ద పాతబజార్‌కు భారీ వాహనాలు వెళ్లేందుకు మార్గం ఉందని మాజీ ఎమ్మెల్యే ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇక ప్రస్తుత ఎమ్మెల్యే సర్వీస్ రోడ్డు ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇద్దరు పాతబజార్ వాసులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి పాతబజార్‌వాసులకు భారీ వాహనాలు వెళ్లేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రస్తుతం నిర్మిస్తున్న క్రిటికల్ కేర్‌బ్లాక్ ఆస్పత్రి వద్ద కాకుండా 3 ఎకరాలు కొనుగోలు చేసి నిర్మాణం చేసి ఉంటే బాగుండేదని, ఆస్పత్రిని గుంతలో కట్టి తప్పు చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే సీసీబీని అక్కడ కట్టడం తప్పేనన్నారు. సమావేశంలో కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌గౌడ్, వెంకట్ పాల్గొన్నారు.

గురుకులాల తనిఖీ




జడ్చర్ల టౌన్: మండలంలోని గురుకుల పాఠశాలలను శుక్రవారం అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా బెడ్లు ఉన్నది లేనిది పరిశీలించారు. కోడ్గల్‌లో గిరిజన గురుకుల పాఠశాలతో పాటు జెడ్పీహైస్కూల్‌ను కూడా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు. కాగా.. గురుకులాల తరహాలోనే పాఠశాలను అభివృద్ధి చేయాలని జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మారేపల్లి శ్రీనివాస్ అదనపు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ మంజులాదేవి, మినీ గురుకులం ప్రిన్సిపాల్ గిరిజ, కోడ్గల్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజినీ రాగలత ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమ్మె నోటీసు

దేవరకద్ర: కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 9వ తేదీన చేపట్టే సమ్మెకు మద్దతుగా దేవరకద్ర భవన నిర్మాణ కార్మికులు శుక్రవారం తహసీల్దార్ కృష్ణయ్యకు సమ్మె నోటీసును అందజేశారు. బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుని పెట్టుబడి దారులకు ప్రయోజనం చేకూర్చుతున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ ఆరోపించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని ఆరోపించారు. దీన్ని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు ప్రభాకర్, రాజు, ఆశన్న, ఆంజనేయులు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కన్మనూర్‌లో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు శ్రీహరి


అడ్డాకుల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని అడ్డాకుల, మూసాపేట మండలాల అధ్యక్షుడు శ్రీహరి, శెట్టిశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని బలీదుపల్లి, కన్మనూర్‌లో శుక్రవారం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పర్యటించారు. ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి పార్టీ పటిష్టతపై చర్చించారు. గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని సమన్వయ కమిటీ సభ్యులు కోరారు. విభేదాలకు తావులేకుండా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో జగదీశ్వర్, విజయమోహన్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంచందర్, శకుంతల, సంతోషి, నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో సమ్మె నోటీసు

జడ్చర్ల: దేశవ్యాప్తంగా ఈనెల 9న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గ్లాస్, ఏపీబీఎస్ వర్కర్స్ ఎండీ జహంగీర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జడ్చర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అదేవిధంగా జడ్చర్ల ఏరియా ఆస్పత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ చంద్రకళకు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ, రామకృష్ణ, అలివేలు, భార్గవి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల వికాసానికి అవగాహన సదస్సులు

- జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్దన్



గిరిజన పథకాలపై వివరిస్తున్న జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్


రాజాపూర్: ఈనెల 25 నుంచి గుర్తించిన 25 గిరిజన ఆవాసాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్ వెల్లడించారు. శుక్రవారం మండలంలోని కుతినేపల్లి, కొత్రతండాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన వికాసానికి, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అమలు చేస్తున్న పీఎం ధర్తి అభ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ పథకం గురించి సదస్సులో వివరిస్తామన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రధాన మంత్రి జనజాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ధర్తి పథకాలపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. రెండు తండాల్లోనూ పైపథకాల గురించి వివరించారు. ప్రమాద బీమా పథకంలో ఆధార్, ఆహార భద్రత, ఆయుష్మాన్‌భవ పథకాలలో పేర్లు లేని వారు నమోదు చేసుకునేందుకు దరఖాస్తులను స్వీకరించారు. సమావేశంలో రాజాపూర్ ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎల్‌డీఎం భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు రాధాకృష్ణ, అనురాధ, ఎంపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను నవీకరించాలి

గండేడ్: ఓటర్ల జాబితాను తప్పొప్పులు లేకుండా నవీకరించాలని వికారాబాద్ ఆర్డీఓ, ఈఆర్‌ఓ వాసుచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెన్నాచేడ్‌లో బీఎల్‌ఓలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్త ఓటర్ల నమోదు, ముసాయిదా, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, ఇతర మార్పులు, చేర్పులు ప్రక్రియను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఆర్‌ఓ, గండీడ్ తహసీల్దార్ మల్లికార్జున్‌రావు, ఎలక్షన్ డీటీ అనిల్‌బాబు, గండీడ్ డీటీ మాధవి, ఆర్‌ఐ యాసిన్, మాస్టర్ ట్రైనర్లు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజరులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

గండేడ్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడాడి భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ రూం అసంపూర్తిగా మిగలడంపై ఆరా తీశారు. ఏఏ పనులు అసంపూర్తిగా ఉన్నాయి, ఎందుకు ఆగాయని అడగడంతో ఆ విషయం తమకు తెలియదని ఉపాధ్యాయులు తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అదించాలని సూచించారు. పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయించేలా చూస్తామన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఎంపీడీఓ హరిశ్చంద్రారెడ్డి ఉన్నారు.



వంటలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

15న ఉర్సే షరీఫ్



ఉర్సు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మత పెద్దలు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం రామయ్యబౌలీలోని హజ్రత్ షేక్ రఫీయోద్దీన్‌షా ఖాద్రీ దర్గా, హజ్రత్ షేక్ అబ్దుల్ రహెమాన్ హుస్సేన్‌షా ఖాద్రీ షర్ఫీ ఉర్సు వేడుకలను ఈనెల 15వ తేదీన నిర్వహిస్తున్నట్లు ముతవల్లీ షైక్ సైఫోద్దీన్ ఖాద్రీ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్ ఆవరణలో శుక్రవారం ఉర్సు పోస్టర్లను జామియ నిజామియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మౌలానా సయ్యద్ సఫీర్ అహ్మద్ నక్షబందీ ఆవిష్కరించారు. సైఫ్‌ఖాద్రీ మాట్లాడుతూ.. 15వ తేదీ రాత్రి 7గంటలకు గంధోత్సవాలు ఉంటాయని, అదేరోజు యాదే హుస్సేన్ 10వ ధార్మికసభ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ ఖాదర్ షరీఫ్, అబ్దుల్ జకీ, మహ్మద్ జహంగీర్‌పాషా ఖాద్రీ, అబ్దుల్లా సున్నీ, మహ్మద్ సుల్తాన్ చిష్తి, మహ్మద్ పర్వేజ్, హాఫీజ్ మహ్మద్ ఇస్మాయిల్, హాఫీజ్ మహ్మద్ హఫీజ్, మహ్మద్ ఆమేర్ షర్ఫీ, మహ్మద్ సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి



దేవరకద్రలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ ఊర్మిలాదేవి

దేవరకద్ర: కళాశాల స్థాయికి వచ్చిన విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ప్రిన్సిపాల్ ఊర్మిలాదేవి సూచించారు. శుక్రవారం దేవరకద్ర జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ ఇంటర్ చదివే 340మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా వచ్చిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాటాడుతూ.. ప్రభుత్వ విద్యతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం తగ్గుతుందని తెలిపారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ దశ చాలా కీలకమైందని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉజ్వల భవిష్యత్ కోసం కష్టపడి చదువు కోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వయోజనులకు విద్యనందించేందుకు ఉల్లాస్



మాట్లాడుతున్న ఎంఈఓ మంజులాదేవి

జడ్చర్ల టౌన్: గ్రామాల్లో వయోజనులకు విద్యనందించేందుకు ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యక్రమం అమలు చేస్తున్నారని ఎంఈఓ మంజులాదేవి తెలియజేశారు. శుక్రవారం జడ్చర్ల జెడ్పీ హైస్కూల్‌లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. వయోజనులకు విద్యనందించేందుకు ఉల్లాస్ యాప్‌ను రూపొందించడం జరిగిందని, యాప్‌ను వినియోగించే వలంటీర్లకు ఏదైనా సందేహాలుంటే ఉపాధ్యాయులు వారికి సహకరించాల్సి ఉంటుందన్నారు. వంద శాతం అక్షరాస్యత లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

- డీఈవో ప్రవీణ్‌కుమార్



గంగాపురం జెడ్పీహైస్కూల్‌లో మొక్క నాటిన డీఈఓ, సీఐ

జడ్చర్ల టౌన్: ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం అలవర్చుకుని పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని డీఈఓ ప్రవీణ్‌కుమార్, జడ్చర్ల సీఐ కమలాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గంగాపురం జెడ్పీ హైస్కూల్‌లో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెట్లు బతికినన్ని రోజులు నీడనిచ్చి, పూలనిచ్చి, ఫలాలు ఇచ్చి తర్వాత అనేక రకాలుగా ఉపయోగపడుతాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవర్చుకోవాలన్నారు. హైస్కూల్‌లో రూ. 10వేల విలువగల మొక్కలను అందించిన గ్రామస్తుడు కేశవులును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనంతన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిడ్జిల్: మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను శుక్రవారం డీఈవో ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో గదుల కొరతను ఉపాధ్యాయులు డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్‌ను బహుమతిగా అందజేశారు. ఏఎంఓ బాలు యాదవ్, ఎంఈఓ వెంకటయ్య, హెచ్‌ఎంలు మోహన్‌రెడ్డి, జానకమ్మ పాల్గొన్నారు.

డ్యూటీ మీట్‌లో ఎస్‌ఐకి మెడల్



మెడల్ అందుకుంటున్న ఎస్‌ఐ విక్రమ్

నవాబ్‌పేట: పోలీసులకు సంబంధించి జరిగిన డ్యూటీమీట్‌లో నవాబ్‌పేట ఎస్‌ఐ విక్రమ్‌కు మెడల్ వచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం జోగుళాంబ గద్వాల జోన్‌లో జరిగిన వివిధరకాల కార్యక్రమాల్లో నవాబ్‌పేట ఎస్‌ఐ ప్రతిభ కనబర్చడంతో ఆయనకు బ్రౌంజ్ మెడల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన డీఐజీ చౌహాన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. దీంతో ఆయనను పోలీసు సిబ్బందితోపాటు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

గండేడ్: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సమావేశానికి గండీడ్ మండలం నుంచి క్రియాశీల కార్యకర్తలు, పట్టణ, గ్రామ కమిటీల అధ్యక్షులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని వెన్నాచేడ్, గండీడ్, సల్కర్‌పేట్, కొంరెడ్డిపల్లి, పగిడ్యాల్, పెద్దవార్వాల్, చిన్నవార్వాల్, రుసుంపల్లి, జిన్నారం, బల్సూర్‌గొండ, కొండాపూర్ తదితర గ్రామాల నుంచి తరలివెళ్లారు. బహిరంగ సమావేశానికి తరలివెళ్లిన వారిలో పీసీసీ మెంబర్ నర్సింహారావు, కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బాలస్వామి, బీసీసెల్ ఉపాధ్యక్షుడు రమేశ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.